ప్రజాజ్యోతి
గురువారం । 2। మే। 2024
ఖమ్మం

# కాంగ్రెస్లో సామినేని బ్రదర్స్ చేరిక

## బిఆర్ఎస్‌కు షాక్

ముదిగొండ, మే 1,ప్రజాజ్యోతి:
మండలంలోని మేడేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేతలు,సామినేని బ్రదర్స్,మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు,ఆగ్రామ మాజీ సర్పంచ్ సామినేని రమేష్,రాష్ట్ర డిప్యూటీ సీఎం





బిఆర్ఎస్ పార్టీ నుండి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు,గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రమేష్.

మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో బుధవారం ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.గత రెండు నెలల క్రితం సామినేని బ్రదర్స్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం విధితమే.అప్పట్లోనే కాంగ్రెస్ పార్టీలో చేరిందికి సామినేని బ్రదర్స్ ప్రయత్నించగా ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వద్దని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కు విన్నవించిన విషయం కూడా విధితమే.దీంతో సామినేని బ్రదర్స్ కొంత విరామం తీసుకుని తిరిగి భట్టి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం విశేషం. కాంగ్రెస్ పార్టీ నుండి సామినేని వెంకటేశ్వరరావు గతంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్‌కు రాజీనామాచేసి కాంగ్రెసు పార్టీలో చేరటం గమనార్హం.కాగా మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో మంతనాలు చేస్తున్నట్లు తెలిసింది.చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు,ఆగ్రామ మాజీ సర్పంచ్ సామినేని రమేష్,రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో బుధవారం ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.గత రెండు నెలల క్రితం సామినేని బ్రదర్స్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం విధితమే.అప్పట్లోనే కాంగ్రెస్ పార్టీలో మిగతా 2లో

# అదనపు ఈవీఎంల ఫస్ట్ లెవెల్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిది, మే 1, ప్రజాజ్యోతి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు వైరా అసెంబ్లీ సెగ్నెంట్, అదనపు ఇవిఎంల ఫస్ట్‌లెవల్ తనిఖీ బుధవారం చేపట్టి నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం, వివి ప్యాట్ల గోడౌన్ లో చేపట్టిన ఇవిఎం ల ఫస్ట్‌లెవల్ తనిఖీని మిగతా 2 లో

# సింగరేణి మండలంలో ఘనంగా మేడే ఉత్సవాలు

కారేపల్లి, మే 1, ప్రజాజ్యోతి:
సింగరేణి మండలంలో బుధవారం మేడే సందర్భంగా మండల కేంద్రమైన కారేపల్లి, మండల పరిధిలోని గేటుకారేపల్లి తో పాటు పలు గ్రామాలలో వివిధ కార్మిక సంఘాలు, పార్టీ సంఘాల ఆధ్వ ర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.సిపిఎం, సిఐటి యు, సిపిఐ, సిపిఐ ఎంఎల్( న్యూ డెమోక్రసీ), మాస్ లైన్ ,ఐఎఫ్‌టి యు వివిధపార్టీల కార్మిక సంఘా ల ఆధ్వర్యంలో మేడే జెండా వంద నాలు నిర్వహించారు. కార్మికుల హక్కుల గురించి చర్చించు కున్నారు. మిగతా 2లో



# ఎన్నికల నిర్వహణలో పిఓ, ఏపిఓ, ఓపిఓ ల పాత్ర ఎంతో కీలకం

## - జిల్లా కలెక్టర్ వి పి గౌతం



ఖమ్మం ప్రతినిధి మే 1 ప్రజా జ్యోతి. ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవో, ఓపివో ల పాత్ర ఎంతో కీలక మని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల పీవో, ఏపీవో, ఓపివో లకు చేపట్టిన శిక్షణ కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పిఓ, ఏపిఓ, ఓపిఓల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. మిగతా 2లో

# కమలాపురంలో మేడే వేడుకలు

ముదిగొండ మే 1, ప్రజా జ్యోతి:
మండలపరిధిలో కమలాపురం,కట్టకూరు గ్రామాలలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయా గ్రామాల ప్రధానసెంటర్లో ఎర్రదిమ్మెల వద్ద సిపిఐ(ఎం) సీనియర్ మం డల నాయకులు మరికంటి వెంకన్న ఎర్రజెండా ఎగరవేసి ప్రపంచ కార్మికుల ఐక్యతను చాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమెరికా చికాక్కో నగరంలో 8గంటల పనిదినాలు కోసంఉద్యమించి,కార్మికులు చిందించినరక్తమే మేడే నన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం)గ్రామశాఖ కార్యదర్శి కె.కుటుంబరావు,కెవిపిఎస్ మండల కార్య దర్శి పి నాగరాజు,సిపిఐ(ఎం) గ్రామ నాయకులు కె రామచంద్రం,బొజ్జ వెంకన్న షేక్ మదార్,చల్లగొండ్ల గాంధీ,జక్కుల ముత్తయ్య,బొజ్జ గోపి,బొజ్జ వెంకట్,పాతకోటి వెంకటేశ్వర్లు,పి పుల్లయ్య,పి నారాయణ,శాఖమూరి వీరయ్య పాల్గొన్నారు.



కమలాపురంలో మేడే జెండాను ఎగరవేసిన సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కె కుటుంబరావు

# ఖమ్మంలో రఘురాం రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఆశ్రిత ప్రచారం

ఖమ్మం ప్రతినిధి మే1 ప్రజాజ్యోతి



ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అనేది తేటతెల్లమైంది. గెలిచే సీటు కావటంతో ఖమ్మం టికెట్ కోసం హేమాహేమీలు పోటీ పడ్డారు. మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తోపాటు మాజీ ఎంపీ వీ.హను మంతరావు కూడా ఢిల్లీ స్థాయిలో గట్టిగానే ప్రయత్నం చేశారు. అయితే వీరెవరిని కాదని అనూహ్యంగా రఘురామిరెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది కాంగ్రెస్ అధిష్టానం. రఘురామిరెడ్డి అటు హీరో వెంకటేష్ కు, ఇటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కూడా వియ్యంకుడు. రాబోయే ఎన్నికల్లో రఘురామిరెడ్డి గెలుపు కోసం ఇప్పటికే కాంగ్రెస్ నేతలు ప్రచారం ముమ్మరం చేశారు. ఓ వైపు బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావు పనితీరుపై విమర్శలు కూడా చేస్తున్నారు. ఐదేళ్లుగా ఖమ్మం పార్లమెంట్ అభివృద్ధికి నామ నాగేశ్వరరావు ఎంపీగా ఏం చేశారో చెప్పాలని సవాల్ విసురుతున్నారు. బీఆర్ఎస్ లో గెలవరని తెలుసు కాబట్టే.. కాంగ్రెస్ లోకి వచ్చేందుకు నామ ప్రయత్నం చేశారని హస్తం పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. రఘురామిరెడ్డి గెలుపు కోసం కుటుంబ సభ్యులు రంగంలోకి దిగారు. ఖమ్మం పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో హీరో వెంకటేష్ కుమార్తె ఆశ్రిత పాల్గొన్నారు. రఘురామిరెడ్డి గెలిస్తే.. నియోజకవర్గ అభివృద్ధికి ఏమేమి చేస్తారు అనే విషయాలు ఆశ్రిత వివరించారు. మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆశ్రిత పాల్గొని వారి కష్టాలు తెలుసుకున్నారు. ఐదేళ్లుగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో నామా నాగేశ్వరరావు ఎంత ఖర్చు చేశారు చెప్పాలంటూ ఆశ్రిత ప్రశ్నించారు.

# ఘనంగా మేడే




కల్లూరు ,మే 1,,ప్రజా జ్యోతి:

మండలం కేంద్రంలో కార్మికులు 138వ మే డే ను ఘనంగా జరుపుకున్నారు. ఐ ఎఫ్ టి యు జెండాను రైస్ మిల్లుల వద్ద హమాలీ యూనియన్ కార్యదర్శి ఎన్.సీతారాములు, మధిర రోడ్లో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ జెండాను ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏ. వెంకన్న ,రిక్షా వర్కర్స్ యూనియన్ జెండాను భాస్కర్, కల్లూరు అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఐఎఫ్టియు జెండాను ఐఎఫ్టియు మండల అధ్యక్షులు బి.సత్యం ఆవిష్కరించారు.సివిల్ సప్లై గోదాం దగ్గర ఐ ఎఫ్ టియు జెండాను జై.మాలాద్రి ఆవిష్కరించినారు. అనంతరం 150 మందితో ర్యాలీ నిర్వహించి,రైస్ మిల్లుల వద్ద జరిగిన సభలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లుగా విభజించి కార్పొరేషన్ శక్తులకు అనుగుణంగా కార్మికుల శ్రమను దోచి పెట్టడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని అన్నారు.ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటల పని దినం అమలు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలిపారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భారత దేశంలో గిరిజనులు,దళితులు, మైనార్టీలు,చర్చీలు,ప్రార్థన స్థలాలమీద దాడులు జరుపుతున్నారని అన్నారు. ప్రశ్నించే మేధావులను జైల్లో పెడుతున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు ఏడుకొండలు,సీతారాములు, అంజన్ రావు, వెంకటేశ్వ రావు, వెంకటి,పున్నయ్య,ఎం నాగేశ్వరరావు,పి ఓ డబ్ల్యు నాయకురాలు షర్మిల,సరోజినీ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సీతారాములు,కల్లూరు గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కృష్ణయ్య,వజీర్ మియా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్లో సామినేని బ్రదర్స్ చేరిక

(మొదటి పేజి తరువాయి)

చేరిందికి సామినేని బ్రదర్స్ ప్రయత్నించగా ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వద్దని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు విన్నవించిన విషయం కూడా విధితమే.దీంతో సామినేని బ్రదర్స్ కొంత విరామం తీసుకుని తిరిగి భట్టి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం విశేషం. కాంగ్రెస్ పార్టీ నుండి సామినేని వెంకటేశ్వరరావు గతంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెసు పార్టీలో చేరటం గమనార్హం.కాగా మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో మంతనాలు చేస్తున్నట్లు తెలిసింది.

# ఎన్నికల నిర్వహణలో పిఓ, ఏపీఓ, ఓపిఓ ల పాత్ర ఎంతో కీలకం

(మొదటి పేజి తరువాయి)




ఈవీఎం మెషిన్ ల నిర్వహణ,మాక్ పోల్, పిఓ డైరీ, 7ఏ, 7సి, బుక్ లెట్ సరిగా పూరించి, ఎన్నికలను విజయవంతం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ మొదలు పెట్టాలని, రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్స్ రాకుంటే 15 నిముషాలు వేచిచూసి కచ్చితంగా ఉదయం 5-45 గంటలకు మాక్ పోలింగ్ చేపట్టాలని, ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలన్నారు. పీవో, ఏపీవో, ఓపివో లు జట్టుగా ఏర్పడి, ఎవరు పోలింగ్ అధికారి-1, ఎవరు పోలింగ్ అధికారి-2 ల విధులు నిర్వర్తించాలో నిర్ణయించుకోవాలన్నారు. వాట్సాప్ గ్రూపు ఏర్పాటుచేసుకొని, ఎక్కడ ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, ఏఎల్ఎంటీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ఈవీఎంల ఫస్ట్ లెవెల్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు 3 బ్యాలెట్ యూనిట్ ల అవసరం వున్నందున, అదనపు ఇవిఎం లను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇవిఎం గోడౌన్ లో ఉన్న వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందిన 252 బ్యాలెట్ యూనిట్లు, 252 కంట్రోల్ యూనిట్లు, అదనంగా కేటాయించిన 2200 బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ తనిఖీలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో ఘనంగా మేడే ఉత్సవాలు

(మొదటి పేజి తరువాయి)

హక్కుల సాధనకై కలిసికట్టుగా పనిచేయాలని ఆ పార్టీ సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె. నరేంద్ర, జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, వజ్ర రామారావు, రేగళ్ల మంగయ్య, వల్లభనేని మురళి, బానోతు బస్సీలాల్, ముక్క సీతారాములు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బోల్ల రామస్వామి, చెరుకూరు నరసయ్య, మల్లేష్, మంగు, సుధాకర్, నూకల వీరయ్య, చెరుకూరి దినేష్, చెరుకూరి కోటేశ్వరరావు, పెరుమాళ్ళపల్లి ఏసు ,చందనూరి రాము, నూకల పుల్లయ్య ,న్యూ డెమోక్రసీ నాయకులు మండల కార్యదర్శి వై. ప్రకాష్, కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, వై. జానకి, గురవయ్య, కావేటి నాగేశ్వరరావు, గద్దం ఎంకన్న, పద్మ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గుమ్మడి సందీప్, రాకేష్, తేజ నాయక్, పొలగాని సత్తిరెడ్డి, వడ్డే వెంకటేశ్వర్లు, రావుల నాగేశ్వరరావు, కోయిల శ్రీనివాసరావు, కార్మికులు, పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికలను పారదర్శకంగా
# నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి
## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ఖమ్మం ప్రతినిధి మే 1 ప్రజా జ్యోతి. లోకసభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నూతన జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల






అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ స్థానానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించామని, ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ కాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఓటరు తుది జాబితా రూపొందించి గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులకు అందజేశామని, ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్ కు అందేలా బూత్ స్థాయి అధికారులతో పంపిణీచేస్తున్నామని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని, ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసి ర్యాండమైజేషన్ ప్రక్రియ 2 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేశామని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని, మే 3 నుంచి హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని, ఓటర్ల సీక్రసీ సంరక్షణకు చర్యలు తీసుకుంటామని, హెూమ్ ఓటింగ్ షెడ్యూల్, వివరాలు పోటీలో ఉన్న అభ్యర్థులకు అందజేశామని అన్నారు.

ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్ కు పోలింగ్ సామాగ్రి తరలించేందుకు ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన భద్రతతో ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కేమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికలలో ప్రలోభాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని,

స్టాటిక్ సర్వే లెన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నాయని, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. ఎన్నికల అభ్యర్థుల ప్రచార ఖర్చుల వివరాలు పకడ్బందీగా నమోదు చేస్తున్నామని అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామని అన్నారు. గతం కంటే పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని, ఓటింగ్ లో ప్రతి వర్గానికి చెందిన ప్రజలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, పరిశ్రమలు, విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, వివిధ సంఘాలతో ఓటింగ్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు రాజేందర్, మధు, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల తహసిల్దార్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రావినూతల గ్రామ మాజీ సర్పంచ్ షేక్ వజీర్‌కి మాతృవియోగం

బోనకల్, మే 1, ప్రజాజ్యోతి:

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు షేక్ బాబు సాహెబ్ సతీమణి,రావినూతల గ్రామ మాజీ సర్పంచ్ షేక్ వజీర్ మాతృమూర్తి షేక్ నన్నేభీ (95) బుధవారం ఉదయం మరణించడం జరిగింది.గత కొన్ని రోజులుగా తీవ్ర వడగాలులు ఎండ వేడిమి అధికం అవ్వడంతో ఆమె మృతి చెందింది.షేక్ నన్నేభీ మృతికి పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులూ చేబ్రోలు వెంకటేశ్వర్లు ముఖ్య నాయకులతో పాటు పలువురు సంతాపం తెలిపారు.

## రఘురాం రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ మార్కెట్ యార్డులో మంత్రుల ప్రచారం

ఖమ్మం ప్రతినిధి, మే 1,ప్రజాజ్యోతి







ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ,సహకార చేనేత,టెక్స్ టైల్ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం మార్కెట్ యార్డ్ ఎడ్లబండ్ల సంఘం జిల్లా అధ్యక్షులు నున్న మాధవ రావు తన అనుచరులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి, తుమ్మల నున్న మాధవరావును పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మనుకొండ రాధా కిషోర్ ,ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు,సీనియర్ నాయకులు బాలగంగాధర్ తిలక్, కల్వకుంట్ల గోపాలరావు,కొప్పెర ఉపేందర్,తల్లాడ రమేష్,దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు,నాళం సతీశ్,నల్లమల్ల ఆనంద్,బాదే రవి,వల్లపు ఉపేందర్,బొమ్మ ఉదయ్,కైలసపు వేణు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# జిల్లాల్లో కేసీఆర్ బస్సు యాత్ర విజయవంతం: ఎంపీ రవిచంద్ర

**-రోడ్ల వెంట అడుగడుగున జన నీరాజనాలు: ఎంపీ రవిచంద్ర**

**-రోడ్ షోలలో కేసీఆర్ ప్రసంగాలకు ప్రజల విశేష స్పందన: ఎంపీ రవిచంద్ర**

**-కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్ షోలకు హాజరై విజయవంతం చేసిన వారందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు: ఎంపీ రవిచంద్ర**





ఖమ్మం ప్రతినిధి మే 1, ప్రజాజ్యోతి.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, అభివృద్ధి ప్రధాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో జరిపిన బస్సు యాత్ర,నిర్వహించిన రోడ్ షోలు విజయవంతమయ్యాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.గత నెల 24వ తేదీన హైదరాబాద్ తెలంగాణ భవన్ నుంచి మొదలైన కేసీఆర్ బస్సు యాత్ర 29వ తేదీన ఖమ్మం నగరానికి చేరుకున్న విషయం తెలిసిందే.ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ కి అపూర్వ స్వాగతం పలికారని, జేడ్పీ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన ప్రసంగాన్ని శ్రద్ధ విన్నారన్నారు.రాత్రికి అక్కడే బస చేసి 30తేదీ సాయంత్రం బస్సు యాత్ర వైరా,తల్లాడ, జూలూరుపాడుల మీదుగా కొత్తగూడెం చేరుకుంది.ఆ సాయంత్రం రైల్వేస్టేషన్ సమీపాన గుమిగూడిన అశేష జనవాహినిని ఉద్దేశించి ఆయన ఉత్తేజిత ప్రసంగం చేశారు,ఆ రాత్రి అక్కడనే బస చేశారు.కేసీఆర్ మే ఒకటవ తేదీన కొత్తగూడెం నుంచి బయలుదేరి టేకులపల్లి, ఇల్లందు, బయ్యారంల మీదుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఆయన చేసిన ప్రసంగం జనాన్ని విశేషంగా ఆకట్టుకుందని వద్దిరాజు వివరించారు.కేసీఆర్ ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో మూడు రోజుల పాటు జరిపిన బస్సు యాత్ర విజయవంతంగా ముగిసిందని, రోడ్ షోలలో ప్రసంగాలకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభించిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.బస్సు యాత్ర కొనసాగిన రోడ్ల పొడుగూత ప్రజలు బారులు తీరి పూలు జల్లి ఆత్మీయ స్వాగతం పలికారని, బ్రహ్మరథం పట్టి కేసీఆర్ పట్ల తమకున్న గౌరవాభిమానాలను చాటి చెప్పారన్నారు.బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికి,రోడ్ షోలకు హాజరై మహానేత కేసీఆర్ ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించిన ప్రజాప్రతినిధులు,గులాబీ శ్రేణులు, అభిమానులు, రైతులు, మహిళలు, యువత ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

---


## ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలి..

**- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి**

**-టీడీపీ కార్యాలయానికి వెళ్లి పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు**

ఖమ్మం ప్రతినిధి, మే 1, ప్రజా జ్యోతి.:

విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్య మంత్రి సీనియర్ ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాల్సిందే అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. భారత రత్న ఇవ్వాలని చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు తెలిపి ఆయన, రఘు రాం



రెడ్డి కలిసి కార్డులపై సంతకాలు చేసి..పోస్టు చేశారు. అనంతరం పార్టీ నేతలు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేత్తినేని హరీష్ లతో కలిసి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత ఎన్టీఆర్ రాజకీయాల్లో అనేక సంస్కరణలు తెచ్చారని అన్నారు.ఆ ఫలితంగానే.. కొత్త వారు రాజకీయాల్లో రాణించగలుగుతున్నారు అని ప్రశంసించారు. ఎమ్మెల్యే, ఎంపీలు, మంత్రులు గా అనేకమందికి ఎన్టీఆర్ రాజకీయ జీవితం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, విద్యా, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, నాయకులు ఎండీ.ముస్తఫా, కొప్పుల చంద్రశేఖర్ రావు, బాణోతు ఉత్తేజ్ నాయక్పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా అంబేద్కర్‌కి ఘన నివాళి

తిరుమలాయపాలెం, మే 1, ప్రజా జ్యోతి :

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన నాయకులు చింతిరాల నాగభూషణం, కొమ్ము పూలే లు మాట్లాడుతూ ఎక్కడో అమెరికా దేశంలో చికాగో పట్టణంలో అవిర్భవించిన కార్మికుల దినోత్సవం భారతదేశంలో జరుపుకుంటున్న అందుకు ఒకపక్క సంతోషంగా ఉంది మరోపక్క బాధగా ఉంది ఎందుకంటే చికాగో నగరంలో 18 గంటల పని దినాన్ని నిరసిస్తూ ఎన్నో ఉద్యమాలు జరిగాయి 1830 నుంచి మొదలుకొని1837లో కొన్ని గంటల పని దినాన్ని తగ్గించి అక్కడ చట్టాలు చేయడం జరిగింది. ఆ తరుణంలో 1886లో మళ్లీ రోడ్డు మీదకి లక్షల మంది శ్రామికులు మళ్లీ పోరాటాలు చేయడం వలన అక్కడ వాళ్ళు 12 నుంచి 10 గంటలు ఇస్తామంటే అట్లావద్దు ఎనిమిది గంటలు పని దినం కల్పించాలని డిమాండ్ చేసి, పోరాడి ఆ డిమాండ్ ని 1886 మే ఫస్ట్ తారీఖున నాలుగో సభలో అది సాధించుకున్నారు అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా కార్మికుల దినోత్సవం చెసుకుంటున్నాం కానీ భారతదేశానికి వచ్చేసరికి 130 సంవత్సరాల్ల చరిత్రలో విప్లవ పార్టీలు అంబేద్కర్ తెచ్చిన చట్టాలను కనుమరుగు చేసింది కమ్యూనిస్టు పార్టీలే ఇప్పుడు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, అంబేద్కర్ తెచ్చిన చట్టాలను పరిచయం చేయకుండా కమ్యూనిస్టు పార్టీలే అడ్డుపడుతున్నవి అధికారంలో ఉన్న పార్టీలు కూడా అంబేద్కర్ తెచ్చినటువంటి చట్టాలను ప్రజల్లోకి ప్రచారం చేసే విషయంలో విఫలమయ్యాయి చదువుకున్న వాళ్ళు మేధావులు ఇది గమనించి భారతదేశానికి దిక్సూచి అంబేద్కర్ అనటానికి నిదర్శనమే భారత రాజ్యాంగం. కాబట్టి ఇప్పటికైనా శ్రామికులు కర్షకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు తెలుసుకొని మనమంతా ఈ స్థాయిలో ఉద్యోగ, సామాజిక, రాజకీయ పదవులలో అవకాశాలు ఇచ్చిందే అంబేద్కర్ కాబట్టి ఆ మహనీయుని త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న పదవులు, రాజకీయ రంగాలలో మీరు పొందుతున్నటువంటి అవకాశాలు కాబట్టి అంబేద్కర్ ఆశయాలను తెలుసుకొని రాజ్యాధికారం వైపు అడుగులు వేయాల్సిందిగా కోరుతున్నాం, లేబర్ పేరు తో ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ( ఐపీఎల్ ) పెట్టిన ఏకైక భారతీయుడు అంబేద్కర అందరు అన్ని రంగాలలో ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత వారికి సమానంగా అన్ని రంగాలలో వుండాలి అన్న నిజమైన దేశభక్తుడు అంబేద్కర్ ఇది గుర్తెరిగి, వచ్చే మేడే నాటికి ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ, అందరు కలిసి మండలంలో ఘనంగా మేడే ను జరుపుకోవాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో నూకతొట్టి సల్మాన్ రాజ్, పల్లెల శరత్, గుగ్గిల శేఖర్ , నేలమర్రి సురేష్, పోతే పొంగు నాని, గద్దల శివాజీ, పొట్ట పింజర రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో మేడే పండుగ

## -అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన పువ్వాడ

## -హక్కుల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

ఖమ్మం, మే 1 ,ప్రజాజ్యోతి :



కార్మిక వర్గం అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు హరించబడ్డాయని ఈ దశలో హక్కుల పరిరక్షణ విప్లవ కార్యాచరణతప్పదని సిపిఐ జాతీయ సమితి అధ్యక్షులు భాగం హేమంతరావు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక ఉద్యమం పోరాటాల తో అనేక విజయాలు సాధించిందని, ఇప్పుడు భారతదేశంలో మరిన్ని త్యాగాల కు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. 138వ మే డే డే ఉత్సవాలు సిపిఐ కార్యాలయంలో కార్యాలయం గిరి ప్రసాద్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. సిపిఐ జాతీయ నాయకులు మాజీ శాసనసభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో పువ్వాడ మాట్లాడుతూ కార్మిక శక్తి అజయమైంది అని అన్నారు. సంపదను సృష్టించే వర్గాలను విస్మరించిన ఏ సమాజం మనుగడ సాధించిన దాఖలాలు లేవన్నారు. సంఘటిత పోరాటాలకు నాంది పలకాలని పువ్వాడ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎర్ర బాబు ఎస్ కె జానయ్య, కనకం జనార్ధన్ సింగ్, నరసింహారావు , పోటు కళావతి, క్లైమేట్, మహమ్మద్ సలాం, సీతామహాలక్ష్మి, అజ్మీర రామ్మూర్తి, తాటి వెంకటేశ్వర్లు, తోట రామాంజనేయులు, శివరామకృష్ణ, గాదె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# రఘురామరెడ్డి గెలుపుకి జిల్లా యాదవ సంఘం ఎనలేని కృషి

## – మేకల మల్లి బాబు

కారేపల్లి, మే1, ప్రజాజ్యోతి:



ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామ్ రెడ్డి గెలుపు కోసం బుధవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో యాదవ సంగం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా గొర్రెల మేకల పెంపక దారుల సంగం అధ్యక్షులు, డిసిసిబి జిల్లా డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులందరూ కలిసికట్టుగా రఘురాం రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సమయం తక్కువ ఉన్నందున ప్రతి కార్యకర్త తానే పార్టీ వెన్నుముకగా పనిచేసి అందరినీ కలుపుకొని కొత్త పాత బేధాభిప్రాయాలు లేకుండా కలిసి పనిచేసి గెలిపించాలని అన్నారు. రఘురాం రెడ్డి కుటుంబం లో నాలుగు సార్లు ఎంపీగా, నాలుగు సార్లు ఎమ్మెల్యేలుగా గెలిచి ప్రజా అవసరాల నిమిత్తం తన సొంత ఆస్తులను భూములను పేద ప్రజల కొరకు త్యాగాలు చేసినటువంటి గౌరవప్రదమైన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ప్రజా అవసరాలు తెలిసిన వ్యక్తిగా ప్రతి వ్యక్తికి అందుబాటులో ఉండి అందరికీ న్యాయం చేసే గుణం గల మన రామ సహాయం రఘురాం రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని, యాదవ సంఘం నాయకులందరూ 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. గ్రామాల్లో ప్రతి కార్యకర్త సైనికుడీలా పనిచేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్, కారేపల్లి సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య యాదవ్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, గద్దం వెంకటేశ్వర్లు, దాసరి ఐలయ్య యాదవ్, ఆవుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్, బండారి మోహన్ రావు యాదవ్, పచ్చిపాల వెంకట్ యాదవ్, మద్దే బోయిన మల్లేష్ యాదవ్ ,దాసరి నరేష్ యాదవ్, పచ్చిపాల యుగేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# టిడిపి అభ్యర్థి తాతయ్యకు సంఘీభావం తెలిపిన బోనకల్ మండల కమిటీ

బోనకల్, మే 1, ప్రజాజ్యోతి:

జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రామ్ రాజగోపాలం తాతయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా వారి విజయాన్ని కాంక్షిస్తూ వత్సవాయి మండలం, గంగెల్లి గ్రామంలో ఆయనకి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సాధినేనిహనుమంతరావు సంఘీభావం తెలియచేసి శాలువాతో సన్మానించటం జరిగింది.సంఘీభావం తెలిపిన వారిలో జిల్లా రైతు అధ్యక్షులు నందమూరి. సత్యనారాయణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని. రవికుమార్,చింతకాని మండల ఉపాధ్యక్షులు తేలుకుంట్ల. శ్రీనివాసరావు,చింతకాని మండల నాయకులు మల్లాది. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చంద్రన్న జన్మదిన వేడుకలు

## చాటుకున్న అభిమానం ఆనందోత్సవాలలో కాంగ్రెస్ శ్రేణులు

## ప్రజాసేవకే నా జీవితం అంకితం

## జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు

కల్లూరు మే 1, ప్రజాజ్యోతి:



జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాఘమయి కి వచ్చిన మెజార్టీ కంటే కల్లూరు పట్టణంలో ఎక్కువ మెజార్టీ తీసుకురావాలని అందుకు విశేషమైన కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పసుమర్తి చందర్ రావు పిలుపునిచ్చారు.ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీనియర్ జిల్లా నాయకులు పసుమర్తి చందర్ రావు అన్నారు.ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తన స్వగృహంలో కల్లూరు పట్టణంలో పలు ప్రాంతాలలో అభిమానులు పార్టీ శ్రేణులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో అందరూ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ శ్రేణులు అభిమానులు తన సహచరులు చూపించిన అభిమానాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.గెలుపు ఓటములు సహజమేనని కానీ పనిచేసే నాయకుని ప్రజలు ఎప్పుడూ ఆదరించాలని ఆ పని చేసే మనస్తత్వం దేవుడు నాకు అనుగ్రహించాడు అని భావోద్వేగంతో మాట్లాడారు. నేనెప్పుడూ ప్రజల కోసం పనిచేసే నిరంతర శ్రామికుడినని ఎటువంటి అహంకారపూరితమైన,గర్వం అనే ఆలోచన లేకుండా నిస్వార్థంగా సేవలందిస్తున్నానని అన్నారు. ప్రజల కోసం నా తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని ఎవరు వచ్చి ఏ సమయంలో అయినా వారి సమస్యలు చెప్పినప్పుడు ఓపికగా విని ఆ సమస్యల కోసం పరిష్కార దిశగా ముందుకు వెళుతున్నానని అన్నారు. ఇప్పుడు ఎప్పుడు నా జీవితం ప్రజా సేవకు అంకితం చేశానని ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజల సమస్యలే నా సమస్యగా భావించి నడుచుకుంటున్నానని అన్నారు.ఈ సందర్భంగా కల్లూరు లో మట్టా యూత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పసుమర్తి చందర్ రావు జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని రోజులుగా వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత మంచినీటి సౌకర్యము మజ్జిగ అందిస్తున్నారు. బుధవారం జన్మదినం పురస్కరించుకొని పులిహోరను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు యాసా శ్రీకాంత్, ఏనుగుల సత్యంబాబు నల్లగట్ల కిషోర్,పెద్ద బోయిన శీను కనకపుడి జయరాజు,కుంచాల గురవయ్య,మైబు,బాల, ఏనుగు సత్యంబాబు,బైర్ల కాంతారావు,బొప్పెన శ్రీనాథ్,రవి,యాకూబ్ అలీ,కోటేశ్వరరావు, శ్రీనివాసరావు ధారా రంగా (కాంగ్రెస్ రంగ) బొల్లం ఉపేంద్ర జానీ మేస్త్రి కత్తి కృష్ణారెడ్డి బొడ్డు తిరుపతిరావు తోట సుబ్బారావు పసుపులేటి శ్రీను పొన్నూరు వెంకటేశ్వరరావు బల్లె పోగు రవి,ఈసూబు దామాల రాజు ఉబ్బన శీను కాంగ్రెస్ సొంబ రామారావు పలువురు అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దంపతుల ఇంటింటి ప్రచారం

సత్తుపల్లి, మే 1,ప్రజా జ్యోతి:



ఈనెల 13న జరగబోవు రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ సహాయం రఘు రామ రెడ్డి అధిక మెజారిటీతో విజయం సాధించాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా స్థానిక జవహర్‌నగర్ కాలనీలో ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రచార కరపత్రాలను విడుదల చేసి ఇంటింటికి పంచుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో నాలుగుగ్యారంటీలు అమలు పరుస్తూ మిగిలిన రెండు గ్యారెంటీలను ఎన్నికల నియమావళి పూర్తి అయిన తర్వాత అమలు పరచడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ఈ విషయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లి రాజ్యసభ ఎన్నికల్లో పార్టీకి అఖండ విజయం చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలా రాణి, చలగళ్ల నరసింహారావు, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.